



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 22 అక్టోబర్ 2025


## వ్యర్థాల గోదాముల మధ్య

# ఆరోగ్య ఆవేదన

స్క్రాప్ గోదాముల నీడలో నలిగే గ్రామాలు...
స్క్రాప్ గోదాముల వల్ల ఊపిరాడని గ్రామ జీవితం.
ఎరులై పారుతున్న కాలుష్యం.. ప్రజల జీవనానికి ముప్పు...
కాలుష్యభారం భరిస్తున్న ప్రజలు... పిసిబి అధికారులు మాత్రం సైలెంట్...
రాత్రింబగళ్లు వ్యర్థాల దహనం... వ్యాపిస్తున్న పొగ దుర్వాసనతో నివాసులు ఇబ్బందులు...
కాలుష్య కసారంగా మారిన చెరువులు కుంటలు...
నిద్రమత్తులో పిసిబి...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని పాష మైలారం, బొల్లారం, గండిగూడెం, గడ్డపోతారం, బొంతపల్లి తదితర గ్రామాల్లో స్క్రాప్ గోదాముల వల్ల, సాల్వెంట్ గోదాముల తో కాలుష్య రక్కసి విలయతాండవం చేస్తుంది..ముఖ్యంగా గండిగూడెం గ్రామానికి ఆనుకొని అనేక స్క్రాప్ గోదాములు వెలిశాయి, స్క్రాప్ గోదాముల వల్ల కాలుష్య కాలకూట విషాన్ని చిమ్ముతున్నాయి, గ్రామాలు కాలుష్య తాండవంతో ఆయా గ్రామాల ప్రజల జీవన స్థితిగతులు తిరోగమనంలో కొట్టు మిట్టాడుతున్నాయి. ఎందరిలోనే ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి,

మిగతా 2 లో..

## ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించిన

# మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నూతనంగా

మిగతా 2 లో..

## లింగంపల్లి బస్తీ దవాఖానను సందర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావు

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

మాజీ మంత్రి శ్రీ హరీశ్ రావు లింగంపల్లి డివిజన్‌లోని బస్తీ దవాఖానను సందర్శించారు. సిబ్బంది వివరాలు, రోగులకు అందుతున్న మందులు, డయాగ్నస్టిక్ సేవలపై ఆయన విచారణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి కూడా



మిగతా 2 లో..

# దళారుల వ్యవస్థ నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

## - రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**రేగోడు మేజర్ న్యూస్:**

ఎక్కువ దిగుబడి ఎక్కువ లాభం వచ్చే పంటలను వేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు. మంగళవారం రేగోడు లోని రైతు వేదిక లో విత్తనాల పంపిణీ, పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఎక్కువ దిగుబడి ఎక్కువ లాభం వచ్చే, పప్పు దినుసులు, పామ్ ఆయిల్ సాగు వంటి పంటలను వేసుకోవాలని సూచించారు.

మిగతా 2 లో..

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో

# అందరూ పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలుపు
## ఈనెల 25 తో ముగియనున్న సర్వే



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్బంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో

మిగతా 2 లో..

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

శాంతి భద్రతలలో పోలీస్ కీలకం.

పోలీసు ధైర్య సాహసాలకు ప్రజలు అండగా ఉండాలి

అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



2 లో..

# వ్యర్థాల గోదాముల మధ్య ఆరోగ్య ఆవేదన

(మొదటి పేజీ తరువాయి..)

చాలామందికి శ్వాసకోస వ్యాధులు, కంటిచూపు సమస్య, చర్మ వ్యాధులు వ్యాపించి ఇబ్బందులు పడుతున్నారు..బాధితులకు రోగాలు రావడం కేవలం నిబంధనలకు విరుద్ధంగా స్క్రాప్, సాల్వెంట్ గోదాముల కాలుష్యాన్ని వెదజల్లుతున్న నిబంధనలకు విరుద్ధంగా వ్యర్థ రసాయనాలను పరిశ్రమల నుండి డ్రమ్ములల్లో కెమికల్ రసాయనాలు తెచ్చి డంపులుగా ఏర్పాటు చేసి నిర్మాణస్య ప్రాంతంలో, మరియు వాగుల్లో వదిలేయడంతో చెరువులు, కుంటలు కాలుష్యంతో దర్శనమిస్తున్నాయి..గ్రామస్తుల వివరణ కోరగా... స్క్రాప్ గోదాముల నుంచి వ్యాపిస్తున్న దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..

రాత్రింబగళ్ళు గండిగూడెం పరిధిలో వ్యర్థాల దహనంతో శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నాం.

స్క్రాప్ గోదాముల్లో తరచూ అగ్ని ప్రమాదాల సంభవిస్తూనే ఉంటున్నాయి, ఆ భయంతో బిక్కుబిక్కుమని బ్రతుకుతున్నాం.అక్రమంగా నడుస్తున్న స్క్రాప్ గోదాములు అండగా నిలుస్తున్న పీసీబీ అధికారులు, వెంటనే గోదాములను మూసివేసి కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్..ఇప్పటికీ గోదాములకు ట్రేడ్ లైసెన్స్ పొందలేని స్క్రాప్ గోదాములు ఎన్నో ఉన్నాయి.



అయినా చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు..గతంలో సుల్తాన్పూర్ పరిధిలోని స్క్రాప్ గోదాములకు నోటీసులు జారీ చేసిన మున్సిపల్ అధికారులు,

***నిద్రమత్తులో పిసిబి....***

పటాన్ చేరు నియోజకవర్గ వ్యాప్తంగా స్క్రాప్ మరియు సాల్వెంట్ గోదాముల కాలుష్యరక్కసి విలయ తాండవం చేస్తున్నవి, అయినా పట్టించుకోని పిసిబి అధికారులు, నిత్యం పరిశ్రమల నుండి డ్రమ్ములు ప్లాస్టిక్ వ్యర్థాలు తీసుకువచ్చి జనావాసాల మధ్య,వాగుల్లో దహనం చేస్తున్న,గాని అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు..

నిబంధనలు పాటించకపోవడం గాలిలో విశత్తుల్యమైన ఘాటైన వాసనలు,రసాయన జలాలను విడుదల చేయడం వ్యర్థ రసాయనలను దహనం చేయడం ఇలాంటివి స్క్రాప్ గోదాములకు అడ్డాగా మార్చుకున్నారు...అయినా వారిపై చర్యలు తీసుకోవడంలో మౌనం ప్రదర్శిస్తున్నారు, అంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు పట్టించుకోని పచ్చని గ్రామాలను కాపాడి కాలుష్య రక్కసిని విడుదల చేస్తున్న పరిశ్రమలపై, స్క్రాప్, మరియు సాల్వెంట్ గోదాములపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు..

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ సంగారెడ్డి పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాల సభ్యులను శాలువా తో సన్మానించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు . సంగారెడ్డి పోలీస్ అంటేనే ధైర్యానికి చిరునామన్నారు. విధి నిర్వహణలో తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేశారని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు.ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. దేశవ్యాప్తంగా సంఘవిద్రోహం శక్తుల కారణంగా విధినిర్వహణలో ఇప్పటివరకు 191 మంది పోలీసులు జవానులు అధికారులు అమరులు కాగా సంగారెడ్డి జిల్లాలో ఐదుగురు అమరులైనట్లు కలెక్టర్ తెలిపారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో సంగారెడ్డి పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు శాంతిభద్రతల పరిరక్షణ పరంగా జిల్లా పోలీసులు రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గత జూన్ నెలలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శిధిలాల క్రింద చిక్కుకు పోయిన మృతదేహాలను వెలికి తీసి, తమ ధైర్య సహసాలను చాటుకున్నారు అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిది అన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబ సభ్యులకు స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు.జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ మాట్లాడుతూ ..... దేశ సరిహద్దుల్లో 1959లో జరిగిన చైనా దళాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది వీరుల స్మారకార్థంగా ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యత అని వారి ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు ఎంతో ఆదర్శమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మన జవాన్లు చేసిన, చేస్తున్న కృషి వెలకట్టలేనిది. వారి నిస్వార్థ సేవ మరియు త్యాగాలు జిల్లా పోలీసులకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన అన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేటి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన జాతీయ ఐక్యత దినోత్సవం" అక్టోబర్ 31వ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ. రఘునందన్ రావ్, శ్రీనివాస రావ్, సంగారెడ్డి డియస్పి. సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఎఆర్.డియస్పి. నరేందర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి, యస్.బి. ఇన్స్పెక్టర్స్ కిరణ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐ.లు రామరావ్, పరేడ్ కమాండర్ %-% రాజశేఖర్ రెడ్డి, పరేడ్ కమాండర్ డానియెల్అ, మరవీరుల కుటుంబ సభ్యులు హాజరై నివాళ్లులు అర్పించడం జరిగింది

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

(మొదటి పేజీ తరువాయి..)

ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు

## ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



(మొదటి పేజీ తరువాయి..)

నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ 82 కోట్ల రూపాయలతో అధునాత హంగులతో 250 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం జరుగుతుందని టూరిజం కోసం మహాసముద్రం గండి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గౌరవెల్లి కాలువల పనులకు భూసేకరణ జరుగుతుందని రైతులందరూ సహకరించాలని సూచించారు.హుస్నాబాద్ ఆస్పత్రిలో ప్రస్తుతం 8 మంది డాక్టర్లు ఉన్నారని జిల్లా కేంద్రం లాగా 250 పడకల హాస్పిటల్,లో 38 మంది డాక్టర్లు ఉంటారన్నారు.హుస్నాబాద్ కు నర్సింగ్ కాలేజీ తేవడానికి ప్రయత్నిస్తున్నానని చెప్పారు.రాష్ట్రంలో నెంబర్ వన్ ఆస్పత్రిగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. క్యాన్సర్ పారదొలడానికి పొన్నం సత్తయ్య ట్రస్టు ద్వారా మహిళా సంఘాలకు 13 రకాలు వస్తువులతో స్టీల్ పాత్రలను పంపిణీ చేశామన్నారు.ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, ప్రాజెక్టులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అన్ని రంగాలలో హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆసుపత్రి సూపరిడెంట్ రమేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్,ఎండీ హసన్ అక్కు శ్రీనివాస్, వెన్న రాజు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఉన్నారు.

## దళారుల వ్యవస్థ నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా అధ్యయనం చేసినా విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు విత్తనాలు, ఎరులను పంపిణీ చేస్తుందని అన్నారు. ప్రైవేట్ షాపుల్లో కల్తీ విత్తనాలు కొని నష్టపోవద్దని, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పంటలు వేసుకోవాలని తెలిపారు.పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కొన్ని మండలాల్లో అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం పంట నష్టపరిహారం రైతులకు అందిస్తుందని అన్నారు.కొండాపురం లో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ పండరి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించారు. రైతులు మొబైల్ నంబర్, ఆధార్ కార్డు నంబర్ తో వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర వేసిన పంట వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు నేరుగా పంటలమ్మిన రూపాయలు అకౌంట్ లో పడడం జరుగుతుందని తెలిపారు. దళారుల వ్యవస్థ నాశనం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మెదక్ జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, ఏడిఏ టెక్నికల్ వినయ్ విన్సెంట్, ఏడిఏ ఇంచార్జ్ రాంప్రసాద్, ఏవో టెక్నికల్స్ వందన,హర్ష, యాదగిరి, ఏవో జావిద్, తహసిల్దార్ దత్తారెడ్డి, గిర్ద వార్ ఫెరోజ్,పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, నాయకులువెంకట్రాం రెడ్డి, వెంకట్ రావు,పండరి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## లింగంపల్లి బస్తీ దవాఖానను సందర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావు

హరీశ్ రావు కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, "మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు బస్తీ దవాఖానల్లో అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం మందుల సరఫరా, పరీక్షా సేవలపై ఆసక్తి చూపడం లేదు" అని విమర్శించారు.అలాగే ఆయన "బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు విస్తృతమైన సహాయం అందించబడేది. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని నిలిపివేయడంతో సుమారు 50% మహిళలు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేసుకుంటున్నారు" అని తెలిపారు."ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ కిట్‌పై ఆసక్తి చూపక, తన కిట్ నింపడంలో మాత్రమే ఆసక్తి చూపుతున్నారు" అని హరీశ్ రావు విమర్శించారు.



# మూసివేసిన పరిశ్రమలో కార్యకలాపాలు





## రాళ్లకత్వ గ్రామస్తుల ఆందోళన

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లకత్వ గ్రామ శివారు సర్వేనెంబర్ 286లోనీ అసైన్డ్ భూముల్లో అక్రమంగా బ్యాటరీ రీసైలింగ్ పరిశ్రమను కొనసాగించడంపై గ్రామస్తులు మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదకరమైన విషపూరిత రసాయనాలు బయటకు వెలువడుతుండడంతో గ్రామస్తులు గతంలో పిసిబి రాష్ట్ర కార్యాలయం తో పాటు స్థానిక అధికారులకు ఫిర్యాదులు చేయడంతో పరిశ్రమను పరిశీలించిన అధికారుల బృందం వెంటనే క్లోసింగ్ ఆర్డర్స్ విడుదల చేసి మూసి వేయించారు. కాగా కొద్ది రోజులు మూసివేసి గుట్టు చప్పుడు కాకుండా మళ్ళీ కార్యకలాపాలను ప్రారంభించడంపై గ్రామస్తులు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రమాదకర విషయ వాయువులతో ప్రజారోగ్యంతోపాటు చెరువును పర్యా వరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. లేనియెడల ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమన్నారు. ఏమైనా ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాళ్లకత్వ గ్రామస్తులు, పాల్గొన్నారు.

# వార్డుల విభజనపై రాళ్లకత్వ గ్రామస్తుల నిరసన

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ గ్రామాన్ని వార్డు విభజన జరిగిన ప్రక్రియలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామస్తులు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సిహెచ్. తిరుపతి ని కలిసి విభజనపై లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ... వార్డుకు సంబంధించిన సరిహద్దులు సరైనవిగా నిర్ణయించకపోవడం జరిగిందని అసహనం వ్యక్తం చేశారు. పాత కాలనీలు గ్రామాలు విభిన్న వార్డులుగా విడిపోయాయని వాపోయారు. వీటివల్ల ప్రజల సౌకర్యాలకు అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని సరైన మార్పులు చేసి విభజన ప్రక్రియను పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల ఫిర్యాదులను కమిషనర్ తిరుపతి సానుకూలంగా స్వీకరించారు. వార్డు విభజన డిమాండ్లను విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తామన్నారు. కమిషనర్ స్పందన పై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి రామ్ నగర్ లో జగ్గారెడ్డి ఇంటి వద్ద దీపావళి పండగ ఘనంగా జరుపుకున్నారు. టీ జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కూతురు జయ రెడ్డి, తనయుడు భరత్ మరియు వారి బంధుమిత్రులు కాంగ్రెస్ కార్యకర్తలు టపాసులు కాల్చి స్వీట్లు పంచి దీపావళి పండుగను జగ్గారెడ్డి కుటుంబం ఘనంగా జరుపుకున్నారు.

# పీసీసీ ని కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు.

**ఆమీన్ పూర్ మెజార్ న్యూస్ ...**



టీపీసీసీ చీఫ్ , ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని నార్సింగి లోని వారి నివాసంలో కలిసి స్వీట్స్ అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దీపావళి తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అభివృద్ధి, ఆనందం నిండిన సంవత్సరం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని. అని అన్నారు

# రాయికోడ్ పోలిస్ ఠాణా లో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని మంగళవారం నాడు స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమరవీరులకు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు పలువురు నివాళు లర్పించారు ఈయొక్క కార్యక్రమంలో పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు ఈయొక్క కార్యక్రమంలో ఎస్సై చైతన్య కిరణ్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బొల్లారంలో పోలీసు అమరవీరుల దినోత్సవం




**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కొత్త బస్టాండ్ నుంచి గాంధీ చౌరస్తా వరకు అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ ర్యాలీ నిర్వహించారు. శాంతి భద్రతల రక్షణ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి వారి సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దశరథ్, కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మంగీలాల్, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# పేకాట రాయళ్ల అరెస్ట్

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని ముర్తుజాపూర్ గ్రామంలో గల వైకుంఠదామం ఖాళీ స్థలంలో కొంత మంది సోమవారం నాడు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పేకాట స్థావరంపై హద్నూర్ ఎస్ఐ సుజిత్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు వారి వద్ద రూ:5770 నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుజిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాట ఆడి కుటుంబాలు రోడ్డు పాలు అవుతుందని, అందుకు పేకాట ఆడి ఇబ్బందులకు గురి కావద్దన్నారు. పేకాట ఆడితే ఎంతటి వారినైనా సహించేదిలేదన్నారు. ఈ దాడుల్లో స్థానిక పోలీసులు అభినేర్, ఆమీర్, మోహన్ లు ఉన్నారు.

# రైతులందరు కపాస్ కిసాన్ యాప్ చేరాలి ఏవో సారిక

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల రైతులు భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క రైతు ఈ యొక్క సీజన్ కు పత్తిని అమ్ముకొనుటకు కపాస్ కిసాన్ అనే యాప్ వేదిక కానుంది. ఈ ఆప్ ద్వారా రైతులు తాము పండించిన పత్తి పంటను కపాస్ కిసాన్ అను యాప్ లో స్లాట్ బుకింగ్ పద్ధతి ద్వారా నమోదు చేసుకొని తమ పంటను నేరుగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా మరియు వేచి ఉండే బాధ లేకుండా అమ్ముకొనబడును. ఈ ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు రైతులకు ఉపయోగపడుతుంది రైతులు ఎవరైనా 2018 సంవత్సరం తర్వాత మొబైల్ నంబరు మార్చి కొత్త నంబరు తీసుకున్న వారు కానీ,లేదా ఏదైనా కారణాల రీత్యా మొబైల్ నేంబరు మార్చుకున్న వారు మీ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మీ మొబైల్ నెంబర్ను అప్డేట్ చేసుకోగలరు మరియు ఫోన్ నంబరు అప్డేషన్ కు ఆఖరు తేదీ:- 22-10-2025 ఇది అత్యంత ముఖ్యమైన విషయం అని కావున ఎవరు అశ్రద్ధ చేసిన కూడా రేపటి రోజున మీరు పంటను అమ్ముకోలేరు కావున రైతులు నిర్లక్ష్యం చేయకూడదని మండల ఏవో సారిక తెలిపారు

# పటాన్ చెరు తరలివెళ్లిన మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మా అంబి మహిళా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గావతి దేవి దీనానాద్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీగా పటాన్చెరువు తరలి వెళ్లారు. ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న చట్ పూజల సందర్భంగా ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్, ఒడిస్సా మహిళల పూజ ఏర్పాట్లకు సంబంధించిన సంపూర్ణ సహకారం అందించేందుకు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దుర్గామాత ఆలయ వైస్ ప్రెసిడెంట్ దీనానాద్, మహిళలతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, సంజయ్ సింగ్, టింకు పటేల్, నీరజ్ సింగ్, జీనాలాల్ కుష్వ, దీనానాథ్ కుష్వా, లక్కన్ సింగ్, దుర్గావతి దేవి, గీతా దేవి, పెద్ద ఎత్తున మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తదితరులు పాల్గొన్నారు.




# విత్తనాల పంపిణీ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదికలో రాయికోడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో రైతులకు పలు అంశాలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కపాస్ కిసాన్ యాప్ వినియోగ విధానం,స్లాట్ బుక్ చేసుకొనుట గురించి రైతులకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఎన్ఎఫ్ఎస్ఎం (%చీఖీవీ%) పథకం ద్వారా శనగ విత్తనాల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం ను ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రారంభించారు. శనగ పంట యొక్క యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన మరియు శిక్షణ ఇవ్వడం జరిగింది కొత్త పట్టా పాస్ పుస్తకాలు రాని రైతులు,వక్ఫ్ బోర్డు భూములు ఉన్న రైతులు పంట నమోదు తప్పనిసరిగా ఈ నెల 23 వ తేదీ వరకు నమోదు చేసుకోవాలి,లేని యెడల వారి పంట కొనుగోలు కేంద్రంలో అమ్ముకొనుటకు వీలు కాదు అని తెలియజేశారు రైతులు ఎవరైనా 2018 సంవత్సరం తర్వాత మొబైల్ నంబరు మార్చి కొత్త నంబరు తీసుకున్న వారు కానీ,లేదా ఏదైనా కారణాల రీత్యా మొబైల్ నంబరు మార్చుకున్న వారు మీ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మీ మొబైల్ నెంబర్ను అప్డేట్ చేసుకోగలరు అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో ఏడిఏ సత్యనారాయణ, ఏవో సారిక రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, రాయికోడ్ మండల దేవాదయ శాఖ చైర్మన్ సతీష్ కులకర్ణి, పి ఏ సి ఎస్ చైర్మన్ నాగశెట్టి పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్,వైస్ రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,వ్యవసాయ శాఖ సిబ్బంది ఏఈఓ లు మరియు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం....

## మహాసభలకు సహకరించిన వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు...

## మహాసభల స్ఫూర్తితో రాబోయే కాలంలో కార్మిక వర్గ సమస్యలపై ఉద్యమిస్తాం...

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట ప్రాంతంలో ఆదివారం రోజు నిర్వహించిన సిఐటియు సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు జయప్రదంగా జరిగాయని. ఈ మహాసభల్లో కార్మిక వర్గ సమస్యలపై అనేక తీర్మానాలు చేయడం జరిగిందని. ఈ మహాసభలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేయడం జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.. ఈ సందర్భంగా %జ% ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో అత్యంత విజయవంతంగా సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం అయ్యాయని అన్నారు ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగింది అన్నారు పాలకవర్గాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పెట్టుబడు దాలకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తున్నారు అన్నారు.. ఈ మాసవల్లో మహాసభల్లో జిల్లా నలుమూలల నుండి కార్మిక వర్గ ప్రతినిధులు అత్యంత ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది అన్నారు. భవిష్యత్తులో ఈ మహాసభల స్ఫూర్తితో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు... ఈ మహాసభల్లో సదాశివపేట ప్రాంతం నుండి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా వి ప్రవీణ్ కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది ..సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా ఏ నర్సింలు . నీలం మల్లేశం ను ఎన్నుకోవడం జరిగింది..జిల్లా కమిటీ లోకి అవకాశం కల్పించిన వారికి ప్రతి ఒక్కరికి ధన్యవాదములు వారు తెలియజేశారు



# దీపావళి పండుగ రోజున లక్ష్మీ పూజను నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన అనుచరగళంతో కలిసి పురోహితులు జంగం మహేష్ స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మన రాష్ట్ర దీపావళి అనగా చెడుపై మంచిని సాధించినందుకుగాను, శ్రీకృష్ణుడు నరకాసురున్ని వదించి ప్రజలను కష్టాలనుండి ముక్తి కలిగించి ఆనందాన్ని కలిగించిన వేళ ఈ దీపావళి పండుగను జరుపుకుంటామని, మనుషుల స్వభావాలు దీపాలాంటివే అని, కొందరు వెలగని దీపాలు తమో గుణానికి ప్రతీకలు! అంతరంగం నిండా అజ్ఞానమే. కొందరు గుడ్డి దీపాలు, రజోగుణ స్వరూపాలు అని ప్రజలకు తెలియ పరిచారు. ఈ దీపావళి పండుగ ప్రజలకు సుఖసంతోషాలను, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను కలుగజేయాలని ఆ లక్ష్మీ దేవతను ప్రార్థించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాలెల్మ రాము, రాగం అనిల్, శ్రీశైలం, బండి రాజు, మనోజ్, పరమేష్, అఖిల్, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన పోలీస్ కమీషనర్

**అమరులైన పోలీస్ కుటుంబాలకు...**
**ప్రభుత్వ యంత్రాంగం....**
**పోలీస్ శాఖ అండగా ఉంటుంది....**
**పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి...**
**పోలీసుల పాత్ర సమాజానికి కీలకం....**
**అసాంఘిక శక్తులతో పోరాడి విజయ%శీ% సాధించాలి....**






**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళ వారం రోజున పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్, అడిషనల్ డీసీపీలు అడ్మిన్ కుషాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ఎస్ఐ సాయిప్రసాద్ స్మృతి పెరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సిపి మాట్లాడుతూ అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తరపున ఎప్పుడు అండగా నిలుస్తామని అన్నారు. 21



అక్టోబర్ 1959 లో యస్ఐ కరీంసింగ్ మరియు 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారి పై దాడి చేసి 10 మందిని హతమార్చిన%శీ%దున నాటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్-21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినవోత్సవముగా (ఫ్లాగ్ డే) జరుపుకోవడం ఆ పవిత్ర స్థలం నుండి ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగడానికి శాంతిభద్రతలు చాలా ముఖ్యం అందుకు పోలీసు పాత్ర సమాజానికి ముఖ్యమని అన్నారు.,.ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ గురించి నిరంతరం కృషి చేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకునే అవసరం ఎంతైనావుందన్నారు. భారతదేశ రక్షణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్న పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలీసులు త్యాగాలకు సైతం భయపడకుండా కార్యసాధనలో వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని పొందాలని కోరారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో (191) మంది వీరమరణం పొందినట్లు తెలిపారు. వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను అందజేయడం మరియు కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు అందించే నిజమైన నివాళి అని చెప్పారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాల సందర్భంగా త్యాగాలను సమాజం గుర్తుంచుకొనే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో వ్యాసరచన పోటీలు, రక్త దాన శిబిరాలు, కొవ్వొత్తి ర్యాలీలు, సైకిల్ ర్యాలీలు, తదితర కార్యక్రమాలు ఈ నెల 31 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్, భరోసా, సఖి, సెంటర్ల ద్వారా మహిళలకు, చిన్నారులకు ఎన్నో రకాల సేవలు పోలీస్ శాఖ ద్వారా అందించబడుతున్నాయన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ, పోలీసింగ్ ద్వారా ప్రజలకు చేరువై ఎన్నో సామాజిక, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య చేయడం జరుగుతుందని తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగం నిర్వహణ అమల్లోకి వచ్చిన తర్వాత పరిపాలన పోలీస్ శాఖ విధులు తదనుగుణంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు రక్షణగా నిలుస్తూ వారికి వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది పారదర్శకంగా నిబద్ధతతో నీతి నిజాయితీగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలను కలుసుకొని వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. అమరుడైన ప్రకాష్ సింగ్ భార్య కౌసల్య తన భర్తను గుర్తుచేసుకొని కన్నీరు పెట్టగా బాధపడవద్దని అండగా ఉంటామని ఆమెను ఓదార్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులకు, జిల్లా పోలీసు అధికారులకు సిబ్బందికి, రిటైర్డ్ పోలీస్ అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు నరసింహులు, రవీందర్ రెడ్డి, సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, మొగిలి, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, కార్తీక్, ఇన్స్పెక్టర్లు సీఐలు వాసుదేవరావు, ఉపేందర్, ప్రవీణ్ కుమార్, శ్రీను, శ్రీనివాస్, లతీఫ్, రామకృష్ణ, మల్లేశం గౌడ్, జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారులు, రాజులు, వీరారెడ్డి తో పాటు పోలీస్ అధికారులు సిబ్బంది, సిపి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని అమరవీరుల స్థూపం పై పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## ప్రజలందరూ సుఖసంతోషంగా ఉండాలి

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**



లక్ష్మీదేవి కటక్షం వలన ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. దీపావళి పండుగా సందర్భంగా మంగళవారం నాడు మండలంలోని ముంగి చౌరస్తాలో గల జై దుర్గా భవాని సామిల్ యజమాని మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి సిద్ధి వినాయక ఫర్టిలైజర్ యజమాని శ్రీకాంత్ రెడ్డి దుకాణంలో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి నిర్వహించిన పూజా కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతోకలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ పీఏసీఎస్ చైర్మన్ సిద్ధిలింగయ్య స్వామి , మాజీ వైస్ ఎంపీపీ గౌస్ ఉద్దీన్, సీనియర్ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్, మొహమ్మద్ తాజుద్దీన్, మాజీ సర్పంచులు మల్లారెడ్డి, అమీర్, మొగుడంపల్లి మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాష్ దితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని దాది గూడెం గ్రామానికి చెందిన దాది సత్యనారాయణ అనారోగ్యంతో గత కొంతకాలం క్రితం శస్త్రచికిత్స చేయించుకున్నాడు. మెరుగైన వైద్యం నిమిత్తం ప్రభుత్వానికి లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి మంజూరైన 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కు పత్రాలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... ఆపదలో సీఎంఆర్ ఎఫ్ పథకం పేదోళ్లకు సంజీవినిగా నిలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ గంగు రమేష్ ,మాజీ సర్పంచ్ శివరాజ్, నాయకులు రవీందర్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

రబీ సీజన్ కు సంబంధించి సబ్సిడీపై అందించే శనగ, కుసుమ విత్తనాలు న్యాల్కల్ రైతు వేదికలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, న్యాల్కల్ పీఏసీఎస్ చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డిలు, ఏవో అభినాష్ వర్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై అందించే విత్తనాలను నాణ్యమైనవని, అందుకు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్లతో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. అలాగే 25 కేజీల శనగ విత్తనాల బ్యాగు ధర రూ:1500 ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఈఓలు సాయి కిరణ్ రెడ్డి, సాయిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారులు సాదా బైనామా ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలి



## అదనపు కలెక్టర్ నగేష్

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ నగేష్ తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి గ్రామ పాలన అధికారుల పనితీరు, ముఖ్యంగా గ్రామ పాలనాధికారులు, సాదా బైనామ ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలని, తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యాలయ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై పరిష్కారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్డిఓ మహిపాల్, తహసీల్దార్ కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ జహీర్, అర్ఐ శ్రీహరి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం మెదక్ డివిజన్ డి ఎల్ పి ఓ సురేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు.. పెద్ద శంకరంపేట పంచాయతీ పరిధిలోని పలు సమస్యలపై విచారణ చేపట్టి సంబంధిత జిల్లా అధికారులకు నివేదిక రూపంలో పంపిస్తామన్నారు.. అనంతరం మండల పరిధిలోని కట్టెల వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.. ఆయన వెంట ఎంపీ ఓ జాకీర్ హుస్సేన్.. ఈవో వెంకట రాములు తదితరులు ఉన్నారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వీరోజు పల్లి గ్రామంలో ఇంద్రమ్మ పథకం ద్వారా నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం పేట ఎంపీడీవో షాకీర్ అలీ సందర్శించారు.. ఇందిరమ్మ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.. గ్రామంలో మొత్తం 20 ఇండ్లు మంజూరు కాగా అందులో 13 ఇండ్లు నిర్మాణ దశలో ఉండగా 13 మంది లబ్ధిదారులకు మొదటి విడత బిల్లు చెల్లించడం జరిగిందని వివరించారు.. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సిద్దు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా దీపావళి వేడుకలు..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట పాటు ఆయా గ్రామాలలో సోమవారం దీపావళి పర్వదినం వేడుకలను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.. వ్యాపార వాణిజ్య దుకాణాలను వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. గృహాలలో సైతం మహిళలు భక్తులు బొమ్మలకొలు ఏర్పాటు చేసి వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. మహిళలు చిన్న పెద్ద అందరూ బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు..

## అధికారులు సమయపాలన పాటించక పోతే చర్యలు తప్పవు

**రేగోడు మేజర్ న్యూస్:**

### - ఆకస్మికంగా పశు వైద్య శాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

అధికారులు సమయపాలన పాటించక పోతే చర్యలు తప్పవని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. రేగోడు పశు వైద్యశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మిక తనఖి చేసి పలు రికార్డులు పరిశీలించారు. అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ వీరేశం పై అధికారుల అనుమతి లేకుండా ఆస్పత్రిలో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ చర్యల కింద మెమో జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.



## ఘనంగా దీపావళి పండుగ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



దీపావళి సందర్భంగా సోమవారం సదాశివపేటలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ కుటుంబ సభ్యులతో టపాసులు కాలుస్తు దీపావళి సంబరాలను జరుపుకోవడం జరిగింది. దీపావళి పురస్కరించుకుని లక్ష్మీ పూజలతో పాటు దేదీప్యమైన దీప కాంతుల మధ్య దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల గ్రాంట్ నిధులు దుర్వినియోగంపై విచారణ ఉంటుందా..?

**రేగోడు మేజర్ న్యూస్:**

రేగోడు మండలంలోని రంజానాయక్ తాండ పాఠశాల ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్ పై ఉపాధ్యాయురాలు సుమారు రెండు సంవత్సరాలు వెళ్లి పాఠశాల మూత పడి ఈనెల17వ తేదీ శుక్రవారం పాఠశాలలో విధులు చేరిన సంగతి తెలిసిందే,2022 నుండి2024 వార్షిక సంవత్సరానికి మూతపడిన పాఠశాలకు వచ్చిన గ్రాంట్ నిధులు ఏం ఆయ్యాయి అని పలువురు స్థానికులు చర్చించుకొంటున్నారు. ఈ విషయమై గజ్వాడ కాంప్లెక్స్ హెచ్ఎం ప్రేమ్ ప్రసాద్ వద్ద ప్రస్తావించగా ఉపాధ్యాయురాలు నిధులు డ్రా చేశారని తెలిపారు. అదేవిధంగా తిమ్మాపురం పాఠశాలలో కూడా వార్షిక గ్రాంట్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు ఉన్నాయి. నిధులు పక్క దారి పట్టిన విషయం విద్యాశాఖ అధికారులకు తెలుసా,తెలియదా అని స్థానికులు అంటున్నారు. నిధుల దుర్వినియోగంపై జిల్లా అధికారులు విచారణ చేపట్టి పాఠశాల నిధులు పాఠశాల అభివృద్ధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు జిల్లా అధికారులకు కోరుతున్నారు.



## ఉత్తమ పనితీరు పై సన్మానం

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

సంఘ నిర్వహణలో ఉత్తమ పనితీరుకు గాను పెద్దశంకరంపేట విశ్రాంత ఉద్యోగుల సం . అధ్యక్షుడు సాంబయ్యగారి నర్సింలును ఆ సంఘం జిల్లా బాధ్యులు సన్మానించారు. సంఘ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడంతో పాటు పనితీరును గుర్తి చి 14 మండల సంఘాల నుంచి నర్సింలును జిల్లా కేంద్రం మెదక్ ఎన్జీఓ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిక చేసిన సన్మానించి అభినందించారు. పేట మా డలానికి చెందిన సభ్యురాలు మన్నె స్వరూపని జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్తో పాటు జిల్లా, మండలాల బాధ్యులు పాల్గొన్నారు. %×

## మాసశివరాత్రి వేడుకలు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



మాసశివరాత్రిని పురస్కరించుకొని స్థానిక శివాలయంలో మండల బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకాలను ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోఛ్ఛారణల మధ్య లోకకళ్యాణం కోసం శివలింగానికి ఆదివారం ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాయలగారి కృష్ణశర్మ, సభ్యులు నాగరాజశర్మ, సంతోష్ శర్మ, మహేషశర్మ, అభిలాష శర్మ, రామాచారి, గిరిధర్, నరేష్ శర్మ. రాము, భార్గవశర్మ, తదితరులున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సిద్ధిపేట ప్రతినిధి/ నారాయణరావు పేట , మేజర్ న్యూస్......**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి మంగళ వారం రోజున ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిఎచ్ సి మేజర్ మైనర్ రిపేర్ లు చేస్తున్నందున పక్కన గల ఆయుష్ కేంద్రంలో ఆసుపత్రి సేవలు అందిస్తున్నామని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేస్తూ సంతకాలు చేసినా ఆసుపత్రిలో లేరని ఆరా తీయగా మెడికల్ ఆఫీసర్ బాపు రెడ్డి 12 గంటలకు, ఎచ్ ఈ పాండు రంగాచారి 12.30 గంటలకు వెళ్ళారని, ఎచ్ ఎస్ లు సునీత లక్ష్మీ దేవిపల్లి, సుధారాణి రాఘవపూర్ లో ఫీల్డ్ విసిట్ వెళ్లారని ఇతర సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. మెడికల్ ఆఫీసర్ మరియు ఎచ్ ఈ రెగ్యులర్ గా వస్తున్నారా ఆరా తియ్యగా ఓపి, మూవ్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేసి నెలలో ఎక్కువ రోజులు టూర్ వెళ్తున్నట్లుగా రిజిస్టర్ రాస్తూ విధులకు రాకుండా తప్పించుకోవడానికి టూర్ అని చెప్పి వెళ్తున్నారని గ్రహించిన కలెక్టర్ ర్రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి మెడికల్ ఆఫీసర్ మరియు ఎచ్ ఈ పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. చేసే వృత్తికి న్యాయం చెయ్యాలని విధులు సక్రమంగా నిర్వహించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్ మేజర్ న్యూస్ :**



అక్కన్న పెట మండలంలోని అంతక్కపేట గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం రాగానే గన్నిలలో నింపి లారీలలో లోడ్ చెయ్యాలని సెంటర్ లో అన్ని సౌకర్యాలు ఉండాలని తూకంలో ఎలాంటి తేడా రావద్దని సెంటర్ సిబ్బందికి తెలిపారు. గన్ని బ్యాగులు ప్రతిరోజూ చెక్ చేసుకుని డ్యామేజ్ ఉంటే అధికారులకు రిపోర్ట్ చెయ్యాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ జరపాలని అధికారులను ఆదేశించారు.


## శ్లోక ది గ్లోబల్ స్కూల్‌కి అవార్డులు.

**పటాన్ చెరు మేజర్ న్యూస్ :**

ప్రముఖ విద్యాసంస్థ అయిన శ్లోక ది గ్లోబల్ స్కూల్ కు జాతీయస్థాయిలో గౌరవప్రదమైన పురస్కారాలు లభించాయి. 2025 ఇండియా ఎడ్యుకేషన్ కాన్క్లేవ్‌లో గ్లోబల్ ట్రయంఫ్ ఫౌండేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అందించిన ఈ పురస్కారాలను పొందడం గర్వకారణమని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. శ్లోక గ్రూప్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పి. జైపాల్ రెడ్డి కి"బెస్ట్ ఎడ్యుప్రెన్యూర్ అవార్డు" లభించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. అంజనా కి"బెస్ట్ యంగ్ ఉమెన్ ఎడ్యుప్రెన్యూర్ అవార్డు" లభించింది. శ్లోక ది గ్లోబల్ స్కూల్, ఇస్నాపూర్ ప్రిన్సిపాల్ జె. కృష్ణవేణి కి"బెస్ట్ ఎమర్జింగ్ లీడర్ ఇన్ ఎడ్యుకేషన్" అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో విద్యా రంగానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రముఖ విద్యావేత్తలకు ఈ పురస్కారాలు అందజేశారు. యాజమాన్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇది మా టీం అందరి కృషికి ఫలితం. మా విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించాలనే లక్ష్యంతో మేము ముందుకు సాగుతున్నాం" అని పేర్కొంది.



# ఉద్యమకారుడు ఉస్మాన్ అకస్మాత్తు మృతి



### టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ కోసం కృషి చేసిన ఉద్యమ యోధుడు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కంది గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఉస్మాన్ గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. చ తిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా ఆయన ప్రాణాలు విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు తే లంగాణ ఉద్యమ కాలం నుండి బి ఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేసిన ఉస్మాన్, ఏ పదవులు ఆశించకుండా ఉద్యమానికి అంకితభావంతో పనిచేసిన నిజాయితీ గల నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మరణంపై సీనియర్ ఉద్యమ నాయకులు ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. "ఉద్యమ దశలో నా తోటి సహచరుడైన ఉస్మాన్ అకాల మరణం బాధాకరం. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## క్యామ మల్లేశం,బీర్ల ఐలయ్యను కలిసిన కురుమ సంఘం నాయకులు.....



కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన గ్రామ మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లను మద్దూర్ దూల్మిట్ట మండలాల కురుమ సంఘం నాయకులు మంగళవారం తమ నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మేక సంతోష్ కుమార్, దూల్మిట్ట మండలం కురుమ సంఘం మండల అధ్యక్షులు బర్మ రాజ మల్లయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ తిరుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ లు మేక మల్లేశం, దేవునూరి దేవదాసు, కురుమ సంఘం మండల నాయకులు పేర్ని రాజు, బియ్య రమేష్, ఒగ్గు కళాకారుడు డాక్టర్ రాగుల సారయ్య, శవల్ల లింగం, సతీష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవం చేయనున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



నేడు దుబ్బాక నియోజక వర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయనున్న దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. ఉదయం దుంపలపల్లి (మెప్మా) 10:30 గంటలనుండి. చెల్లాపూర్ 1 (మెప్మా) 11:00 చెల్లాపూర్ 2 (మెప్మా) 11:15 మల్లాయ పల్లి (పాక్స్) 11:40 దుబ్బాక (పాక్స్) 12:00 లచ్చ పేట (పాక్స్) 12:30 రామక్క పేట (పాక్స్) 12:50 రఘోత్తం పల్లి (పాక్స్) 1:15 ఆకారం (పాక్స్) 1:30 ధర్మాజీపేట 1 (మెప్మా) 2:00 ధర్మాజీపేట 2 (మెప్మా) 2:15 లంచ్ విరామం మధ్యానం 2: 30 నుండి 4:00వరకు చేర్వాపూర్ (మెప్మా) 4:15 పోతారెడ్డి పేట (పాక్స్) 4: 45గంటల వరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయనున్నట్లు దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన తెలిపారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

నేడు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ మంగళవారం తమ సిబ్బందితో కలిసి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులను స్మరించుకొని నివాళులర్పించడం జరిగిందన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని అమరవీరుల స్థూపం వద్ద మౌనం పాటించారు. విది నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మంజీరా తీరాన పర్యాటక ఆకర్షణ




## అడ్వెంచర్ హబ్ పనులపై సమీక్ష

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

మంజీరా తీరాన పర్యాటక అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు . మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో మంజీరా నది తీరాన అభివృద్ధి చెందనున్న పర్యాటక అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులపై కలెక్టర్ అధ్యక్షతన పంచాయతీ రాజ్ శాఖ విద్యుత్ శాఖ,అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మౌంట్ ఎవరెస్టు అధిరోహకులు , ట్రాన్సుసెంట్ అకాడమీ అఫ్ రాక్ క్లైంబింగ్ సంస్థ నిపుణులు పి అన్విత, ఎస్ ఆనంద్ కుమార్ ,పూర్ణ ,మంజీరా డ్యామ్ పై సాహస క్రీడలు (అడ్వాంచర్) పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంజీరా డ్యామ్ ను సాహస క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గల అవకాశాలను వారు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ– జిల్లా స్థాయిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి మంజీరా నది తీరంలో ఉన్న ప్రకృతి వైభవాన్ని వినియోగించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అడ్వెంచర్ హబ్ ద్వారా జల క్రీడలు, బోటింగ్, క్యాంపింగ్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాలు ప్రారంభమైతే జిల్లా పర్యాటకులకు కొత్త ఆకర్షణగా మారుతుందని తెలిపారు. మంజీరా తీరాన అవసరమైన మౌలిక వసతులైన రహదారి, విద్యుత్ కనెక్షన్, నీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రూపకల్పనలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, సహజ వనరులపై ప్రభావం లేకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. తదుపరి దశలో ప్రాజెక్ట్ అమలుకు సంబంధించిన సాంకేతిక ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళిక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మంజీరా అడ్వెంచర్ హబ్ పూర్తి స్థాయిలో అమలు చేయబడితే, సంగారెడ్డి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి నూతన దశ ఆరంభమవుతుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు స్థలాన్ని స్వయంగా పరిశీలించేందుకు అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్లు తదితర అధికారులు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీధర్ రావు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్ మేజర్ న్యూస్ :**



రి జాతీయ నూనె గింజల పథకం పొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ కార్యక్రమం (2025-26)లో భాగంగా నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతువేదికలో 100 శాతం సబ్సిడీ తో 253 మంది రైతులకు 500 ఎకరాలకు సాగు చేసేందుకు పొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూనె గింజల సాగును పెంపొందించడానికి వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు కొన్ని ప్రాంతాలు గుర్తించారని ముఖ్యంగా పొద్దుతిరుగుడు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత వాతావరణం అనువైనదిగా భావించి ఎంపికచేశారన్నారు. ఒకటే వరి సాగు చేయడం ద్వారా భూమిలో సారం తగ్గుతుందని రైతులు పంట మార్పిడి చెయ్యాలనీ తెలిపారు. నూనె గింజలను వేరే దేశాలనుండి మనం దిగుమతి చేసుకుంటున్నామని మన రైతులు ఇక్కడే పండిస్తే మనమే ఎగుమతి చేసేలా రైతులను ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశం మన ప్రభుత్వానిదన్నారు. మన ప్రాంతాల్లో వాతావరణ పొద్దుతిరుగుడు అనుకూలం ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేస్తుందని 1 హెక్టర్ భూమికి 5 కిలోల విత్తనాలు అందజేయడం వల్ల లాభంతో పాటు 90 రోజుల పంట, తక్కువ నీటితో పండించవచ్చన్నారు. యాజమాన్య పద్ధతిలో ప్రభుతం నుండి ప్రోత్సాహం అందిస్తున్నారని కావున వరి కాకుండా వేరే పంటలను మార్పిడి చెయ్యాలని రైతులకు తెలిపారు. పొద్దుదిరుగుడు పంటలో ఎలాంటి సందేహాలు ఉన్నట్లయితే ప్రసిద్ధ ఎఫ్పిఓలను సంప్రదిస్తే అన్ని నివృత్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ శివయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ వ్యవసాయ అధికారులు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు తదితరులు రైతులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం వంట చేయాలి

## సిద్దిపేట జిల్లా కలెక్టర్, కె హైమావతి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



మధ్యాహ్న భోజనంలో ప్రతి రోజూ కామన్ డైట్ మెనూ పాటించాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. మధ్యాహ్న భోజనం ఎలా పెట్టాలనే విషయాలను విద్యార్థులతో మాట్లాడారు. అన్నం, సొరకాయ టమాటా కూర, పప్పు చారు చేసినట్లుగా విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. రోజు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలను కొలత ప్రకారం రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజు రోజు ఉపాధ్యాయులు పరిశీలించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను పర్యవేక్షణ చెయ్యాలని తెలిపారు. పిల్లలకు చదువు, మధ్యాహ్న భోజనం విషయంలో ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను ఆదేశించారు

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దశమ వార్షికోత్సవం.

**అమీన్ పూర్ మేజర్ న్యూస్.**

**ఆకాశ దీపారాధన మహోత్సవములు ప్రారంభం 21/10/ 2025 ముగింపు 21/11/2025,**

**ఈనెల 29.బుధవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా రాత్రి 7 గంటల నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం.**

**కార్యక్రమాలను సద్వినియోగపరచుకోండి స్వామి వారి కృపకు పాత్రులు అవ్వండి.**




ఓం నమో వెంకటేశాయ జై శ్రీమన్నారాయణశ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గ్రీన్ మేడోస్ కాలనీ ప్రణీత్ ప్రణవ్ హోమ్స్ బీరంగూడ దశమ వార్షిక కార్తీకమాస ఆకాశ దీపారాధన మహోత్సవములు ప్రారంభం 21. 10. 2025 ముగింపు 21 11 2025, కార్యక్రమ వివరములు 21.10.2025 రాత్రి ఆరు గంటల నుంచి ఆకాశ దీపారాధన,25.10.2025. శనివారం నాగుల చవితి సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష అభిషేకాలు,27.10.2025 కార్తీకమాస మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని రాత్రి 7 గంటల నుండి లక్ష్మీనారాయణ హోమం జరుగుతుంది తదనంతరం 9 గంటల నుండి అన్న సమారాధన,29.10.2025 బుధవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా రాత్రి 7 గంటల నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అనంతరం అన్న సమారాధన,1.11.2025 కార్తీక శుద్ధ ఏకాదశి శనివారం సందర్భంగా రాత్రి 7 గంటల నుండి శ్రీ వెంకటేశ్వర వ్రత కల్పం 9 గంటల నుండి అనంతరం అల్పాహారం,2.11.2025 ఆదివారం చిలుక ద్వాదశి సందర్భంగా ఉదయం 9 గంటల నుండి 108 కళాశాలతో స్వామివారికి పంచామృత అభిషేకం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన,3.11.2025 కార్తీకమాస రెండో సోమవారాన్ని పురస్కరించుకొని రాత్రి 7 గంటల నుండి ప్రత్యంగిరా హోమ కార్యక్రమం జరుగుతుంది.అనంతరం రాత్రి 9 గంటల నుండి అన్న సమారాధన , 5.11.2025 కార్తీక పౌర్ణమి సందర్భంగా సహస్రదీపాలంకార సేవ మరియు లక్ష వత్తుల పూజ అనంతరం విష్ణు సహస్రనామ పారాయణ లక్ష్మీ అష్టోత్తర శతనామ పారాయణ ప్రసాద నివేదన మంత్రపుష్పం తీర్థ ప్రసాద గోష్టి అనంతరం అల్పాహారం.8.11.2025 శనివారం సంకష్టహర చతుర్థి సందర్భంగా రాత్రి 7 గంటల నుండి లక్ష్మీ గణపతి హోమ కార్యక్రమం జరుగుతుంది అనంతరం అల్పాహారం.10.11.2025 కార్తీక మాస మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని రాత్రి 7 గంటల నుండి మహా సుదర్శన హోమం జరుగుతుంది అనంతరం అన్న సమారాధన.15.11.2025 ఏకాదశి శనివారం సందర్భంగా రాత్రి 7 గంటల నుండి సామూహిక రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం అల్పాహారం.17.11.2025 కార్తీక మాస నాలుగో సోమవారాన్ని పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన లక్ష పుష్పార్చన అనంతరం అన్న సమారాధన.18.11.2025 మాస శివరాత్రి సందర్భంగా రాత్రి 7 గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం అనంతరం అల్పాహారం.20.11.2025 అమావాస్య సందర్భంగా రాత్రి 7 గంటల నుండి చండీ హోమ కార్యక్రమం జరుగుతుంది అనంతరం 9 గంటల నుండి అన్న సమారాధన.21.11.2025 మార్గశిర శుద్ధ పాడ్యమి శుక్రవారం సందర్భంగా తెల్లవారుజామున నాలుగు గంటల 30 నిమిషాల నుండి పోలి స్వర్గము కథ వినిపించి తదుపరి 31 దీపాలను వెలిగించి ఈశాన్య ఉన్న కొలనులో దీపాలను వదలటం జరుగుతుంది. నెలరోజులు సాలగ్రామ అభిషేకం అర్చన,సామూహిక వెంకటేశ్వర స్వామి వారి వ్రతం,సత్యనారాయణ స్వామి వ్రతం,చండీ హోమం,సుదర్శన హోమం,లక్ష్మి నారాయణ హోమం,లక్ష్మీ గణపతి హోమం,108 కలశములతో అభిషేకం, లక్ష పుష్పార్చన సామూహిక కుంకుమార్చన గమనిక: పైన తెలిపిన అన్ని కార్యక్రమాలలో తమ గోత్రనామాలతో పూజ చేయించుకుందామనుకునేవారు చేయించుకోవచ్చు. పైన తెలిపిన కార్యక్రమాలకు సంబంధించిన రుసుము, ఇతర వివరములు ఆలయంలో అర్చకుల వద్ద అడిగి తెలుసుకోగలరు. అవకాశాన్ని సద్వినియోగపరచుకోండి స్వామి వారి యొక్క అనుగ్రహానికి దేవాలయ అభివృద్ధికి తోడ్పడండి జై శ్రీమన్నారాయణ ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు.